క్లుప్తంగా

ఆలయాల్లో ప్రభుత్వ విప్ పూజలు



పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయం, తుర్తిలో హనుమాన్ దేవాలయం, సిరికొండలో మల్లిఖార్జున స్వామి దేవాలయాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది సందర్భంగా దేవుళ్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు తొట్ల అంజయ్య, కారపు గంగాధర్, వంగ మహేశ్, ఎం.డీ అజీమ్, ధనుంజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీర హనుమాన్ విజయయాత్రలో పాల్గొనాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మల్లాపూర్: హైందవ ఐక్యతను చాటేలా ప్రతి ఒక్కరు 'వీర హనుమాన్ విజయయాత్ర'లో పాల్గొనాలని విశ్వహిందూ పరిషత్, బజ్‌రంగ్ దళ్ సభ్యులు అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని వేంపల్లి శివాలయం వద్ద యాత్ర కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ×వీర హనుమాన్ విజయయాత్ర×లో హిందూవులందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

కోరుట్ల టౌన్: రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో వసతులు ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఈద్గా స్థలంను ఆదివారం పరిశీలించారు. ఈద్గా వద్ద పరిశుభ్రత, టెంట్లు, నీటి వసతి ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సిబ్బంది ఉన్నారు.

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకుడికి సన్మానం



స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన ఏనుగు సంతోష్ అనే యువకుడు అగ్నిపథ్‌కు ఎంపికై తొలిసారిగా స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన యువకుడు దేశ భద్రత కోసం విధులు నిర్వర్తించే అవకాశం రావడం గర్వకారణమని కొనియాడారు. గ్రామస్తులు గ్రామశివారు నుంచి యువకుడి ఇంటి వరకు ఊరేగింపు నిర్వహించారు. అగ్నిపథ్‌లో స్పోర్ట్స్ కోటాలో ఎంపికయ్యారు. అగ్నిపథ్‌లో జనరల్ డ్యూటీగా ఎంపికయ్యారన్నారు. నాయకులు, తోటిమిత్రులు సంతోష్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు

సారంగాపూర్: మండల కేంద్రంలోని మసీదులో ఆదివారం సాయంత్రం ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోంద్ర రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆసాది హరీష్, ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్, ముస్లిం నాయకులు బాబులాల్, ఖదీర్, మహబూబ్ అలీ (చోటే), అబ్దుల్లా, యూసుఫ్‌పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

జగిత్యాలటౌన్/జగిత్యాలరూరల్/రాయికల్/సారంగాపూర్/మేడిపల్లి:/కోరుట్ల టౌన్/మెట్‌పల్లి/కథలాపూర్/మల్యాల/మల్లాపూర్/పెగడపల్లి: విశ్వావసు నామ ఉగాది వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణం, పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రజలు వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు. ఆలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. భక్షాలు చేసుకుని ఇంటిల్లిపాది ఆరగించారు.



ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



బీఆర్ఎస్ కార్యాలయంలో పంచాంగ శ్రవణం



పోరండ్ల రామలింగేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం



దుబ్బరాజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం



పెగడపల్లి రాజన్న ఆలయంలో..



భూషణరావుపేటలో..



మల్లాపూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ



మేడిపల్లి: పంచాంగ శ్రవణంలో ఆంజనేయస్వామి భక్తులు



కోరుట్ల ఆలయంలో పంచాంగ శ్రవణం



అల్లీపూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ



ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లులలో అక్కపెల్లి లక్ష్మీనరసింహస్వామి జాతర ఘనంగా జరిగింది. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,సర్వతోభద్ర మండలిపూజ,హోమం,కల్యాణం నిర్వహించారు.రాత్రి నిర్వహించిన రథోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ శివారులోని దసరా గుట్టపై లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు,రథోత్సవం నిర్వహించారు.



వైభవంగా నృసింహస్వామి రథోత్సవం

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో శ్రీలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం ఆదివారం రాత్రి భక్తజనసందడిలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



జింక మల్లన్న స్వామికి బోనాలు

కథలాపూర్: మండలంలోని సిరికొండలో జింక మల్లికార్జునస్వామి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ఒగ్గు కళాకారులు పట్నం ముగ్గు వేయగా.. భక్తులు, శివసత్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. సాయంత్రంభక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు.



నృసింహస్వామి కల్యాణం

మల్లాపూర్: మండల కేంద్రంలో ఆదివారం శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

అంబేడ్కర్ రాజ్యాంగంతోనే బడుగులకు పదవులు



నివాళి అర్పిస్తున్న అడువాల జ్యోతి

జగిత్యాలటౌన్: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే బడుగులకు రాజకీయ పదవులు లభిస్తున్నాయని, రాజ్యాంగంతోనే చైర్మన్‌గా పనిచేసే అవకాశం దక్కిందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తహసీల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి జ్యోతి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ అంబేడ్కర్ బాటలో నడవడమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యాం, మద్దెల నారాయణ, చిత్తారి ప్రభాకర్, నర్ర రాజేందర్, బొల్లం విజయ్, నక్క విజయ్, అడువాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణకు చట్టాలు తేవాలి



ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న హేమంత్‌రెడ్డి

మల్లాపూర్: హైకోర్టు న్యాయవాదులపై పెరుగుతున్న దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టం(అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్) తీసుకురావాలని హైకోర్టు అడ్వకేట్ బద్దం హేమంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకి సహకరించాలని ఆయన వినతిపత్రం అందించారు. వామన్‌రావు దంపతుల హత్య దగ్గరి నుంచి లాయర్లపై అనే దాడులు, హత్యలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం ఆగ్రహం వ్యక్తంచేశారు. హైకోర్టు న్యాయవాది ఇజ్రాయెల్‌ను హత్య చేయడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నట్లు తెలిపారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తెచ్చే వరకు ఐక్యపోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

మల్లాపూర్: మండలంలోని వాల్గొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, ఆలయ కమిటి సభ్యులతో కలిసి శ్రీ రామనవమి ఉత్సవాల వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. స్వామివారి కల్యాణంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



మహేశ్‌ను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

రాయికల్: మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన సిరిపురం మహేశ్ అనే ఉపాధ్యాయుడు ఇటీవల లెక్చరర్ ఉద్యోగం సాధించగా ఆదివారం పద్మశాలీ సేవా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పారిపెల్లి నారాయణ, నాయకులు నందయ్య,రవీందర్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడికి..

కోరుట్లటౌన్: జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన నాయిని సురేశ్‌కు స్థానిక జువ్వాడి భవన్‌లో ఆదివారం ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థినుల నృత్యాలు

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, రాజేశం అన్నారు. కథలాపూర్ మండలం పోతారంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో వసతులు, విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి ఇంద్రాల రాములు రూ. 50 వేలు విరాళం అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, సీఆర్‌పీలు అజయ్, కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ఖోఖో జట్టు కెప్టెన్‌కు సన్మానం

కోరుట్లటౌన్: ఆల్ ఇండియా ఖోఖో సివిల్ సర్వీస్ అసోసియేషన్, ఢిల్లీలో జరిగే ఖోఖో పోటీల్లో తెలంగాణ ఖోఖో జట్టు కెప్టెన్‌గా ఎంపికైన పీఈటీ వాసం నవీన్‌కుమార్‌ను కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. నవీన్ ఎంపిక కావడంపై సంఘ ప్రతినిధులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిట్ట పరందాం, సిరిపురం రాజేశం, ఎక్కల్‌దేవి గోపాల్, నడిమట్ల రాజు, ఎంబేరి అమర్‌నాథ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాయక యువజన అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ పద్మనాయక యువజన సంఘం అధ్యక్షుడిగా బొజ్జ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి గా కొండపలుకుల రాజు రావు, ఉపాధ్యక్షుడిగా కట్ట రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శిగా, మిట్టపల్లి అజిత్ రావు, కోశాధికారి ద్యావనపల్లి వేణు రావు ప్రచారకార్యదర్శి, పునుగోటిగంగారావు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పద్మశాలీ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

మేడిపల్లి: భీమారం మండలం మన్నెగూడెంలో పద్మశాలీ కుల సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆడెపు రాము, ఉపాధ్యక్షుడిగా హన్మండ్ల నారాయణ, కార్యదర్శిగా వడ్లకొండ రాము, సహాయ కార్యదర్శిగా అందె ప్రసాద్, కోశాధికారిగా కైరంకొండ మధు వూరి మీద పెద్ద మనుషులుగా గొడ్డుబర్ల శ్రీనివాస్, రాచర్ల లక్ష్మినారాయణ లను ఎన్నుకున్నారు.

హిందూ కుటుంబ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం



ఆలూర్‌లో ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరైన గ్రామస్తులు

రాయికల్: హిందూ కుటుంబ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శమని సమరసత ప్రాంత ప్రముఖ్ అప్పాల ప్రసాద్ అన్నారు.ఆదివారం మండలంలోని ఆలూరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హిందువుల కట్టుబొట్టు, వేషధారణ, ఆచార వ్యవహారాలలో శాస్త్రీయత, సైన్స్ దాగివుందని అన్నారు. కార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ లోకేష్ , జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి, ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య, జిల్లా సహశారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీగణేశ్ మందిరంలో ధ్వజారోహణ



ధ్వజరోహరణంలో భక్తులు, అర్చకులు

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీగణేశ్ మందిరంలో ప్రముఖ వాస్తు, జ్యోతిష్య, పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ,వేద పండితులు నంబి వాసుదేవాచార్య కౌశిక ధ్వజారోహణం నిర్వహించి ఉగాది ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహాకలు కోటగిరి శ్రవణ్‌కుమార్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతిరావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో గ్రామాల్లో మార్పు

మల్లాపూర్: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, కోట్లాది అభివృద్ధి నిధులతో గ్రామాల్లో గొప్ప మార్పుకు నాంది పలికిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంతడుపుల నర్సయ్య అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని గుండంపల్లిలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం-అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలిచిన తెలంగాణ మోడల్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.